క్లుప్తంగా

న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలి

మణుగూరురూరల్: రాజీవ్ యువ వికాసం పథకం అభ్యర్థులకు సముచిత న్యాయం చేయడమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవాలని మణుగూరు ఎంపీడీఓ తేళ్లూరి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బ్యాంకుల ప్రతినిధులతో, కార్యాలయ సిబ్బందితో ఎంపీడీఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, న్యాయబద్ధత పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఫీల్డ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన న్యాయవాదులు

దమ్మపేట: ఇటీవలే నూతనంగా ఎన్నికైన దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా జడ్జి వసంత్ పాటిల్‌ను మంగళవారం కొత్తగూడెంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఆయనను సత్కరించారు. దమ్మపేట కోర్టులో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. జడ్జి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు లక్కినేని నరేంద్రబాబు, గొంది మురళీ, గోళ్ల భవానికృష్ణ, ఉదయ్‌కుమార్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోప్ మరణం విచారకరం

మణుగూరురూరల్: విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం జీవితాన్ని త్యాగం చేసిన పోప్ ఫ్రాన్సిస్ మరణం తీవ్ర విచారకరమని మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం సందర్భంగా ప్రకటించిన మూడు సంతాప దినాల్లో భాగంగా తొలిరోజు మంగళవారం ఆయన తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని సగం వరకు ఎగురవేశారు. అనంతరం పోప్ ఫ్రాన్సిస్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ రాజేశ్వరరావు, కుంజా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్ సహాయ కార్యదర్శిగా మల్లికార్జున్

అశ్వాపురం: ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు వేల్పుల మల్లికార్జున్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రంగారెడ్డిలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలో మల్లికార్జున్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ సాక్షితో మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

అర్హులకు ఇళ్లు ఇవ్వాలి

దమ్మపేట: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. డిప్యూటీ తహసీల్దార్ వాణికి వినతిపత్రం అందజేశారు. సీపీఎం నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అనంతరం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ మండల సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడారు. పార్టీ నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, యంగ్రాతి అప్పారావు, దొడ్డా లక్ష్మినారాయణ, పిల్లి నాయుడు, రావుల శోభన్‌బాబు, పిట్టల అర్జున్, కొప్పుల శ్రీను, సత్యం పాల్గొన్నారు.

'నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం'

దుమ్ముగూడెం: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌యువ వికాసం పథకం పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందని భద్రాచలం డివిజన్ ఎఎస్పీ అధ్యక్షుడు సోందె మల్లురు విమర్శించారు. మంగళవారం పెద్దార్లగూడెం గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీ కింద నిరుద్యోగులకు రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు లోను ఇస్తామని చెప్పి, ఇప్పుడు మాట మార్చడం సరికాదని సీఎంను విమర్శించారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశాల్లో అధికారులు రూ.లక్ష లోపే ప్రభుత్వం లోన్ ఇస్తుందని తెలపడం ఆందోళనకరం అన్నారు. నాయకులు కొమరం నరేష్, పాయం బాలకృష్ణ, సోందె నరసింహారావు, జానకిరామ్, రాముడు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

దమ్మపేట: మండల కేంద్రం, దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షిక వేడుకలను విద్యాకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరవగా.. విద్యా కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికి, సత్కరించారు. పాఠశాల వేదికపై విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. విద్య, సాంస్కృతిక, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఎంఈఓ కీసర లక్ష్మి, హెచ్‌ఎం ఉషారాణి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో చౌకదుకాణ భవనం

- ఎప్పుడు కూలుతుందోనని స్థానికుల భయాందోళన
- నూతన భవనం నిర్మించాలని వేడుకోలు




పగుళ్లు వచ్చిన జీసీసీ స్టోర్ భవన గోడలు, పెచ్చులూడిన స్లాబ్..

అశ్వాపురం: మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గిరిజన సహకార సంస్థ చౌక దుకాణం భవనం శిథిలావస్థకు చేరింది. ఎన్నో ఏళ్ల క్రితం గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన భవనం గోడలు అన్ని బీటలు బారి పై కప్పు పెచ్చులు ఊడి పడుతోంది. దీంతో ఇది ఎప్పుడు కూలుతుందో అని స్థానికులు భయాందోళనచెందుతున్నారు. వెంకటాపురం, మామిళ్లవాయి గ్రామాలకు చెందిన రేషన్‌కార్డుదారులు ప్రతి నెలా రేషన్ బియ్యం తీసుకుంటుంటారు. ఈదురుగాలులు, వానలకు బీటలు బారిన భవనం ఎప్పుడు కూలి పడుతుందో అని రేషన్ బియ్యం కోసం వెళ్లాలంటేనే స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కాలంగా భవనం శిథిలావస్థలో ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఐటీడీఏ అధికారులు స్పందించి నూతన భవనం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎప్పుడు కూలుతుందో తెలియదు..



చౌక దుకాణం భవనం శిథిలావస్థకు చేరి గోడలు పగిలాయి. భవనం ఎప్పుడు కూలుతుందో అన్న స్థితిలో ఉంది. ఎంతో శిథిలావస్థలో ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. నూతన భవనం నిర్మించాలి.

– కాకాటి బక్కయ్య, వెంకటాపురం

నూతన భవనం నిర్మించాలి..



జీసీసీ స్టోర్ భవనం గోడలు బీటలు బారిపై కప్పు ఊడిపడుతూ శిథిలావస్థలో ఉంది. ఈదురుగాలులు వర్షాలకు కూలిపోయే ప్రమాదం ఉంది. నూతన భవనం నిర్మించాలి. అప్పటి వరకు తాత్కాలికంగా ఎక్కడైనా స్టోర్ నిర్వహించాలి.

– భవనం నారపురెడ్డి, వెంకటాపురం

ఎమ్మెల్యే పాఠశాలల సందర్శన



ఎర్రగుంట పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ): పిల్లల భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఇందిరమ్మ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని ఎర్రగుంట, గుంపెన గ్రామాల్లోనే పాఠశాలలను మంగళవారం సందర్శించిన ఆయన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కల్పించిన మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. ప్రతి పాఠశాలలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీరు, తరగతి గదుల్లో ఫర్నిచర్ ఇతర సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు సన్నేపల్లి నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంఈఓ ఉండేటి ఆనంద్‌కుమార్, పర్సా వెంకటేశ్వరరావు, వేముల రమణ, ఎస్‌కె.హమీద్, ఎస్‌కె.గఫార్, వెంకటేశ్వరరావు, కట్టా శివ తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు సర్టిఫికెట్లు



సర్టిఫికెట్లను అందజేస్తున్న సీఐ రాజువర్మ

చర్ల: మండల కేంద్రంలోని గురుదేవ్ విద్యాలయంలో విద్యార్థులకు మంగళవారం చర్ల సీఐ ఏ.రాజువర్మ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలో ప్రిన్సిపాల్ హెచ్‌జీవీ గిరిప్రసాద్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మండల విద్యాశాఖాధికారి పీవీ రమణ జ్యోతి ప్రజ్వలన చేయగా.. అనంతరం సీఐ మాట్లాడారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్కౌట్స్ కమిషనర్ యూ.ఆనంద్‌కుమార్, స్కౌట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ భరతమాత, ట్రైనింగ్ కమిషనర్ పి.వెంకటరమణ, ఆర్గనైజింగ్ కమిషనర్ చలపతి, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వలేదని నిరసన

చంద్రుగొండ: అర్హులైనప్పటికీ తమకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయలేదని మండలంలోని మద్దుకూరు గ్రామానికి చెందిన పేద మహిళలు మంగళవారం నిరసన తెలిపారు. అర్హులకేంటే కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకే ఇళ్లు మంజూరు చేశారని వారు ఆరోపించారు. గ్రామానికి 42 ఇళ్లు మంజూరైతే లబ్ధిదారుల జాబితాలో అర్హుల పేర్లు లేవని ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్‌ను ఆశ్రయిస్తామని తెలిపారు.

జనన, మరణ ధ్రువపత్రాలకు దరఖాస్తు చేసుకోండి

అశ్వారావుపేట: జనన, మరణ ధ్రువపత్రాల కోసం మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సుజాత మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు. దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లో జారీ చేస్తామని పేర్కొన్నారు. గృహ నిర్మాణ అనుమతులు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కాని కారణంగా జారీ కావడం లేదని, వారం రోజుల్లో సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. 2020–21 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల ద్వారా కోటి రూపాయల వరకు ఆదాయం సమకూరిందని, సాంకేతిక లోపాల కారణంగా సేవలో జాప్యం జరిగిందని వెల్లడించారు.

గిట్టుబాటు ధర చెల్లించాలి

దుమ్ముగూడెం: ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ ఏఐయూకేఎస్ కేంద్ర కన్వీనర్ కె.రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రామచంద్రునిపేట గ్రామంలో ఐక్య రైతు సంఘం ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల స్థాయి మహాసభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. రైతాంగం సరైన గిట్టుబాటు ధర లేక, ఆదాయాలు పెరగక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేశారు. సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ నాయకులు కల్పన, మునిగేల శివ, దాసరి సాయి, భీమరాజు, సున్నం వీరభద్రం, కల్లూరు శంకర్, కుంజ రాంశెట్టి, కొమరం బాబన్న పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



ట్రయల్‌రన్‌లో భాగంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

గుండాల: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందుతాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో మంగళవారం ఆయన పర్యటించి పైలెట్‌ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన లింగగూడెం పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీసీ రోడ్లు ప్రారంభించారు. చీమలగూడెంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సారయ్య అనే రైతు ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశారు. కల్యాణ లక్ష్మి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 3500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. విడుతల వారిగా అందరికీ మంజూరి చేస్తామన్నారు. మండలాధికారులు సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు అందుతున్నాయో లేదో తెలుసుకుని చర్యలు తీసుకోవాలన్నారు.

ఆర్టీసీ బస్సుకు ట్రయల్ రన్

ఇల్లెందు నుంచి చెట్టుపల్లి, కొమరారం మీదుగా గుండాలకు బస్సు వచ్చేవిధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఆ మేరకు గుండాల నుంచి కొమరారం వరకు ఆయన ఆర్టీసీ బస్సులో ట్రయల్ రన్ నడిపించి, గుట్ట ప్రాంతంలో బస్సు వెళ్లేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, గుంతల్లో మట్టి పోయాలని మండలాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన తహసీల్దార్ ఇమ్మానుయేల్, ఎంపీడీఓ సత్యనారాయణ, మిషన్ భగీరథ డీఈ పద్మావతి, ఎంపీఓ శ్యాంసుందర్ రెడ్డి, సీఐ రవీందర్, ఎస్సైలు రాజమౌళి, కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు ముత్యమాచారి, ముత్తయ్య, ఖదీర్, అశోక్, కిరణ్, వాజీద్, రాజేష్, బుచ్చయ్య, చాట్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

శాకాహార సద్భావన ర్యాలీ



దమ్మపేటలో శాకాహార సద్భావన ర్యాలీలో నిర్వాహకులు, స్థానికులు

దమ్మపేట: పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో దమ్మపేటలో శాకాహార సద్భావన ర్యాలీ నిర్వహించారు. మంగళవారం దమ్మపేట నుండి మందలపల్లి వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో విశ్వశాంతి పరిరక్షణకై శాకాహారమును మాత్రమే భుజించాలని నినాదాలు చేశారు. అనంతరం మందలపల్లిలో నిర్వహించిన సమావేశంలో ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. శ్వాస మీద ధ్యాసతో ఏకాగ్రతతో పాటుగా అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉచిత వైద్యశిబిరం

మణుగూరురూరల్: మున్సిపాలిటీ పరిధిలోని చిన రాయిగూడెం గ్రామంలో సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సింగరేణి ఏరియా ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ ఇన్నయ్య గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి నివారణ మందులను అందజేశారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ యు.భవాని, ఆస్పత్రి సిబ్బంది నాగసాయి, భాను ప్రసాద్, ఆశావర్కర్ కె.లక్ష్మీరేఖ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వాధికారులు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా, మణుగూరు మండలంలోని కూనవరం పంచాయతీలోని మండల ప్రాథమికోన్నత , ఇతర పాఠశాలలలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. ప్రతీ ఒక్కరం పర్యావరణ పరిరక్షణ పాటుపడదామని ఈ సందర్భంగా పలువురు వక్తలు పిలుపునిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



మణుగూరురూరల్: మొక్క నాటుతున్న సింగరేణి అధికారులు



భద్రాచలంటౌన్: మొక్కలు నాటుతున్న గ్రీన్ భద్రాద్రి సభ్యులు



మణుగూరురూరల్: మొక్కలు నాటుతున్న కూనవరం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ

- మెరిసిన ప్రభుత్వ విద్యా సంస్థల్లోని విద్యార్థులు
- పలు ర్యాంకులు కైవసం

ప్రభుత్వం మంగళవారం ఇంటర్ ఫలితాలను విడుదల చేసింది. మొదటి, ద్వితీయ ఇంటర్‌లో స్థానిక విద్యార్థుల హవా కొనసాగింది. ఉత్తమ ప్రతిభను కనబరచడంతోపాటు జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు కైవసం చేసుకున్నారు.



వెంకటలక్ష్మి

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలోని కస్తూర్బాగాంధీ కళాశాల ఫస్ట్ఇయర్, సెకండ్ ఇయర్‌లో మొత్తంగా 95 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సీఈసీలో రాజేశ్వరి 431/500, డి.దుర్గాభవాని 426/500, కె.కవిత 419/500, ఎంపీహెచ్‌డబ్ల్యూలో జి.రాణి 469/500, కె.నందినీ 467/500, కె.ప్రవళిక 463/500 మార్కులు సాధించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఎన్.వెంకటలక్ష్మి 910/1000, బి.హేమ 892/1000, జి.రమ్యసాయి 888/1000, సెకండ్ ఇయర్ సీఈసీలో ఏ.శ్రావణి 894/1000, ఎస్.రిషిత 804/1000, డి.జగదీశ్వరి 710/1000 మార్కులు సాధించారు.

అన్నపురెడ్డిపల్లి గురుకులాల్లో..



కిరణ్

మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ విద్యార్థి కిరణ్ 954/1000, ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విద్యార్థి 452/500 మార్కులతో టాపర్లుగా నిలిచారు. గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, కస్తూర్బా గాంధీ కళాశాలల్లో విద్యార్థులు ప్రతిభను చూపారు. ఎస్సీ గురుకులానికి చెందిన విద్యార్థి వి.గణేష్ 860 మార్కులతో టాపర్‌గా నిలిచాడు.

అకంపాలెం గిరిజన గురుకులం..

దమ్మపేట: మండలానికి చెందిన అకంపాలెం బాలికల గిరిజన గురుకుల కళాశాల రెండో సంవత్సరం బైపీసీ విభాగంలో నవ్య 967, జాహ్నవి 955 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం సీఈసీలో రేణుక 471, నిఖిల 466 మార్కులు సాధించింది. దమ్మపేట బాలుర గిరిజన గురుకులంలోనూ విద్యార్థులు ప్రతిభను చూపారు.

మైనార్టీ కళాశాల



అపర్ణ



స్వాతి

అశ్వారావుపేట రూరల్: అశ్వారావుపేటలోని ప్రభుత్వ మైనార్టీ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విభాగంలో ఆర్.అపర్ణ 461/470 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, వై.నవ్యశ్రీదుర్గ, జేఎస్‌వీ సాయిస్ఫూర్తి 454/470 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎస్.ఉషా 428/440, పి.వాణికు 420/440చ ద్వితీయ సంత్సరంలో ఎంపీసీలో పి.స్వాతికి 986/1000, కె.ప్రసన్నకు 984/1000, బైపీసీలో ఎల్.చేతనకు 981/1000, ఎండి.ఆసీఫాకు 921/1000 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 14 మంది విద్యార్థులు 400కుపైగా, ద్వితీయ సంవత్సరంలో 12 మంది విద్యార్థులు 900కుపైగా మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ టీ సంగీత తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు..

బూర్గంపాడు: బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ బైపీసీలో దుర్గసంజన 922 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది. కాగా, ఈ సారి కళాశాల నుంచి నామమాత్ర ఫలితాలే వెలువడ్డాయి. సారపాకలోని బ్రిలియంట్ కళాశాల నుంచి మొదటి సంవత్సరంలో వెంకటసాయి గణేశ్ ఎంపీసీలో 461 మార్కులు సాధించారు.

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సున్నం ప్రశాంత్ ప్రథమ సంవత్సరంలో హెచ్‌ఈసీ విభాగంలో 469/500, తెల్లం పార్వతి, సీఈసీ 428/500, ఎస్.సిరి బైపీసీ విభాగంలో 364/440, ద్వితీయ సంవత్సరంలో గొంది రాజేష్‌కు బైపీసీలో 898/1000, ఐ.జశ్వంత్‌కు ఎంపీసీలో 877/1000, దాది రామచరణ్యకు హెచ్‌ఈసీ విభాగంలో 835/1000 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అల్లు అనిత తెలిపారు.

అశ్వాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం బైపీసీలో బొమ్మగాని శిరీష 407 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీసీలో ఓం.కరణి 410, ద్వితీయ బైపీసీలో చిన్మయి 969 మార్కులు సాధించారు. ఎంపీసీలో మానస 919 మార్కులు, లిఖిత 913 మార్కులు సాధించింది. విద్యార్థులను ప్రిన్సిపాల్ శేషుబాబు, అధ్యాపకులు తదితరులు అభినందించారు.



విద్యాహాసిని



సింధు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇంటర్ మొదటి సంవత్సరంలో 47శాతం, ద్వితీయ సంవత్సరంలో 73.13 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయంలో ఎంపీసీ విభాగంలో గుంటక విద్య హాసిని 954/1000, గుంటక కీర్తన 932/1000, ఫస్ట్ ఇయర్ సిద్ధి సింధు 422/470, తెల్లం వైష్ణవి 380/500 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ కృష్ణవేణి, అధ్యాపకులు వారిని అభినందించారు.


మణుగూరురూరల్: మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బి.రేవంత్ 861/1000మార్కులు, బైపీసీలో టి.భాగ్యలక్ష్మి 751/1000, సీఈసీలో జి.వాసు 842/100మార్కులు, హెచ్‌ఈసీలో కె.పూజ 732/1000మార్కులు సాధించగా.. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వి.ఉమాశ్రీ 436/470 మార్కులు, బైపీసీలో ఆర్.ఈశ్వరి 389/440మార్కులు, సీఈసీలో ఆర్.పూజశ్రీ 408/500మార్కులు, హెచ్‌ఈసీలో డి.సాత్విక 304/500మార్కుల సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సత్యప్రకాష్ అభినందించారు.

వందశాతం ఉత్తీర్ణత..

దుమ్ముగూడెం: ఒకేషనల్‌లో స్థానిక విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరంలో 68 మంది పరీక్షలు రాయగా 68 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయంలో 71మంది పరీక్షలు రాయగా 71 మంది ఉత్తీర్ణ సాధించారు. వీరిలో ఇంటర్ ద్వితీయంలో యం.కిరణ్ 935/1000, ధాకేష్‌బాబు 934/1000, మొదటి సంవత్సరంలో కె.సీత 459/500, విజయలక్ష్మి 435/500 మార్కులు తెచ్చుకున్నారు.

రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రభంజనం

బూర్గంపాడు: మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన పోతిరెడ్డి లక్ష్మణస్వామి రెడ్డి కుమార్తె చాందిని రెడ్డి ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించారు. ఈమె హైదరాబాద్‌లోని నారాయణ కాలేజీలో ఇంటర్ పూర్తిచేసింది.అలాగే బూర్గంపాడు గ్రామానికి చెందిన చెన్నం రవి కుమార్తె చెన్నం సాయి మాన్విత ఎంపీసీలో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించింది. ఖమ్మం శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ చదివింది. కాగా ఇరువురు విద్యార్థినీలు ఫలితాల్లో సత్తాచాటడంతో పలువురు మండల వాసులు శుభాకాంక్షలు తెలిపారు.



సురకంటి దీక్షిత

అశ్వాపురం: మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ కిచెందిన కేసుపాక నవ్య ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో 991 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించింది. మల్లెలమడుగు గ్రామానికి చెందిన సురకంటి దీక్షిత ఎంపీసీ విభాగంలో 991 మార్కులతో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించింది. నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన చెన్నకేశవుల డీఎస్ లక్ష్మణచారి ఎంపీసీ విభాగంలో 989 మార్కులు సాధించాడు. మండల కేంద్రానికి చెందిన గరికపాటి యశస్విని ప్రథమ సంవత్సరంలో 462 మార్కులు సాధించింది.

కూలీ కూతురు జిల్లా ఫస్ట్



పెంబుల సౌమ్య

ములకలపల్లి: 'కస్తూర్బా'కళాశాల విద్యార్థిని పెంబుల సౌమ్య ఒకేషనల్ ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్‌లో కస్తూర్బా విద్యాలయాల్లో జిల్లా ప్రథమ స్థానం, రాష్ట్ర మూడో స్థానంలో నిలిచింది. ములకలపల్లి మండలపరిధిలోని మూకమామిడి గ్రామానికి చెందిన కూలీ రాంబాబు, సమ్మక్క దంపతులు కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి కూతురు సౌమ్య గత ఏడాది ప్రథమ సంవత్సరంలో 493/500 మార్కులు సాధించి 'కస్తూర్బా' విద్యాలయాల్లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో చక్కటి ప్రతిభ చూపి 986/1000 మార్కులు పొంది జిల్లా టాపర్ స్థానాన్ని కైవసం చేసుకుంది.

గురుకుల విద్యార్థిని మండల టాపర్



నవ్యశ్రీ

ములకలపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో 100%, ఎంపీసీలో 92% ఉత్తీర్ణత వచ్చింది. బైపీసీ సెకండ్ ఇయర్‌లో ఎన్.నవ్యశ్రీ 960/1000 సాధించి జనరల్ గ్రూప్‌లో మండల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీలో కె.కావ్య, జ్యోతికృష్ణకుమారి ఇరువురూ 922/1000 మార్కులు వచ్చాయి. ప్రథమ సంవత్సరంలో జీ.నీలిమ (బైపీసీ) 378/440, సీహెచ్.శ్రావ్య (ఎంపీసీ) 445/470 మార్కులు పొందారు.

ములకలపల్లి: స్థానిక కస్తూర్బా గాంధి బాలికల కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో ఎంపీహెచ్‌డబ్ల్యూలో 100శాతం ఉత్తీరణ సాధించగా.. సీఈసీలో 90శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూలో పెంబుల సౌమ్య 986/1000, సీఈసీలో రూతు 892/1000 మార్కులు సాధించింది. సీఈసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూలో ప్రథమ సంవత్సరంలో 100% పాసయ్యారు. జాన్సీ (సీఈసీ)లో 465/500, కె.హాసిని (ఎంపీహెచ్‌డబ్ల్యూ) 487/500 మార్కులు వచ్చాయి. ప్రభుత్వ కళాశాల ద్వితీయ సంవత్సరంలో కె.పవన్‌కుమార్ (ఎంపీసీ) 858/1000, ఎల్. బాలాజీ (బైపీసీ) 838/1000, ఈ.ఇతిహాసిని (ఎంపీహెచ్‌డబ్ల్యూ) 875/1000లో మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో పి.శృతి (బైపీసీ) 417/440, డి.శ్రీకళ (ఎంపీహెచ్‌డబ్ల్యూ) 475/500 మార్కులు సాధించారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు..

భద్రాచలంటౌన్: పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో ఎంపీసీలో ఎండి.తబ్సూమ్ 993/1000, జి. జ్యోత్స్న ప్రియ 993/1000, కొవ్వూరి జాహ్నవి ప్రియ 991/1000, బి.మోక్షిత 990/1000 మార్కులు అలాగే బైపీసీలో బి.గ్లోరీ 992 /1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో సైతం విద్యార్థులు భువన శ్రీ ఎంపీసీలో 468/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకును కైవసం చేసుకోగా బైపీసీలో బిట్ల హాసిని 438/440 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకును కైవసం చేసుకుంది. విద్యార్థులకు సంస్థ డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, రమేష్‌బాబులుతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో లిటిల్ ఫ్లవర్స్ కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు